వైల్డ్ లైఫ్ శాంక్చురీ అభివృద్ధి అవకాశాలను సింగపూర్ ప్రతినిధులు పరిశీలన

విశాలాంధ్ర-విశాఖ : విశాఖ పరిసరాల్లో వైల్డ్ లైఫ్ శాంక్చురీ అభివృద్ధి అవకాశాలపై సింగపూర్ మాండై వైల్డ్ లైఫ్ ప్రతినిధులతో విశాఖ ఎంపీ శ్రీ భరత్, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్గోపాల్ మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్ మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విశాఖలో జిప్ లైనర్ స్కై సైక్లింగ్ త్వరలో అందుబాటులోకి రానున్న గ్లాస్ బ్రిడ్జిల గురించి మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ వివరించారు. జూ పార్క్ అభివృద్ధిపై క్యూరేటర్ మంగమ్మ తెలియజేశారు. మేయర్ పీలా శ్రీనివాస్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, మాండై వైల్డ్ లైఫ్ గ్రూప్ మైక్ బర్క్లే, వైస్ ప్రెసిడెంట్ మార్క్ క్రిమెడ్స్, సుభాష్ చంద్రన్ లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా

విశాలాంధ్ర-విశాఖ : ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ. 4లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలని కోరుతూ సీతమ్మధార అర్బన్ తహశీసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో లబ్దిదారులతో నిరసన కార్యక్రమం జరిగింది. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ పెద్దఎత్తున అర్హులైన పేదలందరితో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతోందని, సూపర్ సిక్స్ పథకాలను అమలుచేయకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజలను మరోసారి చంద్రబాబు మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేస్తారన్న ఆశతో ప్రజలు ఓట్లేసి గెలిపించాలని అన్నారు. హామీలను అమలు చేయని పక్షంలో పేదలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెయ్యల నాగభూషణరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వడాల గోవింద్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.మధురెడ్డి, సిపిఐ నాయకులు వాసుపల్లి మల్లయ్య, ఆదారి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సబ్ ప్లాన్ ప్రాజెక్టు టెండర్లు, సరుకుల సరఫరా దళితులకే కేటాయించాలి

విదసం కన్వీనర్ డాక్టర్ బూసి డిమాండ్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నడిచే వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్, మంచి నీటి సరఫరా, విద్యుత్ ప్రాజెక్టులు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లకు అవసరమయ్యే సరుకుల సరఫరా టెండర్లు దళితులకే కేటాయించాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండు చేసారు. మంగళవారం అంబేద్కర్ భవన్లో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెంకటరావు మాట్లాడుతూ 25-26 బడ్జెట్లో ఎస్సీ సబ్ ప్లాన్ 20,281 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని దీనిలో స్కూల్ ఫీజులు, అమ్మవడి, సామాజిక పెన్షన్ వంటి డిబిటి పద్దుకు 9వేల కోట్లు కేటాయించి మిగిలిన 11 వేల కోట్లలో వివిధ శాఖల ద్వారా ఎస్సీల కోసం చేపట్టే ప్రాజెక్టులు వ్యవసాయ శాఖకు 1289 కోట్లు, గ్రామీణ దళితుల అభివృద్ధి కి 1,144 కోట్లు, ఎస్సీల ఇళ్ల నిర్మాణానికి 1257 కోట్లు, రేషన్ పంపిణీకి 1118 కోట్లు, దళితుల ఆరోగ్యానికి 1500 కోట్లు, మంచినీటి కి 562 కోట్లు, దళిత వాడల్లో అంగన్వాడీ కి 372 కోట్లు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ల ఆహారానికి కూడా నిధులు కేటాయించారని ఇవన్నీ సబ్ ప్లాన్ నిధులే అయినప్పటికీ వాటిని ఖర్చు చేసే ప్రాజెక్టులు ఏవీ కూడా దళితుల చేతుల్లో లేవని ఆవేదన వ్యక్తం చేసారు. మా నిధులతో మా ఇళ్ల ముందు వేసే రోడ్లు, నేటి ట్యాంకులు, పైపుల నిర్మాణ టెండర్లు, ఇళ్ల నిర్మాణం, విద్యుత్ లైన్ల నిర్మాణం దళితులకే ఇవ్వాలని డిమాందు చేసారు. రాష్ట్రంలో ఉన్న 750 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, 50 రెసిడెన్షియల్ స్కూళ్ల లో ఉన్న లక్షా నాలుగు వేల మంది విద్యార్థులకు బోజన సరుకులు పప్పులు, నూనెలు, కూరగాయలు, గుడ్లు, మాంసం సరఫరా నిమిత్తం కాంట్రాక్టర్లకు ప్రభుత్వం 150కోట్లు చెల్లిస్తుందని, ఈ సరఫరా దారుల్లో ఒక్కరు కూడా దళితుడు లేదని ఈ టెండర్లు అన్ని దళిత నిరుద్యోగ యువకులకు మాత్రమే కేటాయించాలన్నారు. రాష్ట్రంలో దళిత వాడల్లో 12 వేల అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని వాటికి గుడ్లు, చెక్కీలు, పప్పులు నూనెలు సరఫరాకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులనుండి 150 కోట్లు కేటాయిస్తే ఆ కాంట్రాక్టు కూడా అగ్రకులాల చేతుల్లో ఉన్నాయని అంగన్వాడీ లకు సరుకులు సరఫరా టెండర్లు ఎస్సీలకు ఇస్తే 600 నుండి 1000 కుటుంబాలకు జీవనోపాధి కల్పించ వచ్చని అన్నారు. జాజి ఓంకార్ మాట్లాడుతూ పంచాయితీరాజ్, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, విద్యుత్‌శాఖలలో సబ్ ప్లాన్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులు కాంటాక్టులు దళితులకు కేటాయిస్తే వేల దళిత కుటుంబాలు ఆర్థికంగా పురోగమిస్తాయని ఇవన్నీ కేవలం 7వేల కోట్ల ఎస్సీ నిధులతోనే ఎస్సీ కాంట్రాక్టులను తయారు చేందుకు, దళితుల సంపద సృష్టికి ఇదొక కొత్త ప్రణాళిక అన్నారు. కూటమి సర్కారు ఈదిశగా ఆలోచించి సబ్ ప్లాన్ సక్రమ వినియోగానికి శ్రీకారం చుట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో సోడా దాసి సుధాకర్, బూల భాస్కర రావు, గుడివాడ ప్రసాద్, కే.చిన్నారావు, డి.నిర్మల, రవిశేఖర, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో మొదటి బహుమతి పొందిన కూచిపూడి నృత్యకారిణి అపర్ణ

- యశ్వంత్ మాస్టర్ చేతులమీదగా ట్రోఫీ ప్రదానం

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం, జీవీఎంసీ, 7వ వార్డు పిలకవానిపాలెంకు చెందిన నాగోతి నర్సింగరావు మనవరాలు, కూచిపూడి నృత్యకారిణి ఎస్.ఎస్.వి అపర్ణ మహబూబ్‌నగర్‌లో ఇటీవల నిర్వహించిన డాన్స్ కాంపిటేషన్లో మొదటి బహుమతి పొందారు. తెలుగు ఇండస్ట్రీ యశ్వంత్ మాస్టర్ చేతులు మీదగా నృత్యకారిని అపర్ణ ట్రోఫీతో పాటు మెడల్ ను అందుకున్నారు.. ఈ సందర్భంగా విశాఖ నగరంలోని 104 ఏరియాలో ఆమె చదివే నేవీ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు నృత్యకారిణి అపర్ణను అభినందించారు. ఇదిలా ఉండగా అపర్ణ ఇప్పటికే పలు రాష్ట్రాల్లో 500కు పైగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చి, పలు అవార్డులు సొంతం చేసుకున్నారు. ఇటీవల బెంగుళూరులో సౌత్ ఇండియా ఉమెన్ ఎచీవర్ అవార్డు పొందారు. అలాగే దూస్రా దశక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటి మయూరి సుధాచంద్రన్ చేతులమీదుగా నారీశక్తి అవార్డును అందుకున్నారు..లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డు, మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్, సౌత్ ఇండియా ఆర్ట్ అండ్ కల్చర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో సైతం తన పేరు నమోదు చేసుకుంది. అలాగే నాట్య కుసుమల ప్రతిభా పురస్కారం, స్వామి వివేకానంద కళా పురస్కా రం, గరుడ కీర్తి పురస్కారం, నృత్య ప్రతిభా పురస్కారం, ఉగాది నృత్య ప్రభా పురస్కారం వంటి అనేక అవార్డులు అందుకుంది. నాట్య కళా మయూ రి, టాలెంట్ ఐకాన్, నాట్య శిరోమణి, శ్రీనాదంగి, నృత్య విపంచి అవార్డులు అందుకుంది. రామ్‌చరణ్ ట్రోఫీ, స్పెషల్ జ్యూరీ అవార్డు, మిలాన్-2023, 2024లలో ప్రతిభ చాటుకుంది. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ శత జయింతి ఉత్సవాలలో పద్మశ్రీ చిరంజీవి చేతులు మీదుగా ప్రత్యేక సత్కారం అందుకుంది.

ఐక్యంగా ముందుకు సాగాలి : చంద్రశేఖర్

విశాలాంధ్ర-గాజువాక : విశాఖ ఉక్కు కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగాలని స్టీల్ ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉక్కు నగరంలోని 'సీ,' భవన్‌లో తెలంగాణ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 1200 బలిదానం చేశారని, వారి బలిదానం తోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం రాష్ట్ర ప్రజలు ఉద్యమించారన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉద్యోగుల సంస్థ ప్రగతికి కృషి చేస్తూనే ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్ మాట్లాడుతూ ఉక్కు నగరం లో ప్రతి ఏటా తమ సంఘం ఆధ్వర్యం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అమరులైన వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సి.ఐ దాలిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరాష్ట్ర ప్రజలు చేసిన ఉద్యమం త్యాగపూరితమని, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సుగమం అయ్యిందన్నారు. భూక్యా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎన్. కుమార స్వామి, ప్రతినిధులు జి.మల్లేశం, టి.ప్రభాకర్, ఎన్.నర్సింగరావు, జె.శ్రవణ్‌కుమార్, చంద్రకిరణ్, చంద్రమౌళి, "సీ" సంయుక్త కార్యదర్శి ఆర్. నరసింహ తదితరులు పాల్గొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణ యూనిట్ సభ్యులు పాల్గొని దొడ్డి కొమురయ్య పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ డైరెక్టర్ ఎం.సేనాపతి, తక్కల్ల పల్లి విజయ్‌కుమార్, షేక్ అబ్దుల్ రెహమాన్, ఉండవల్లి శ్రీనివాసరావు, మద్ది అప్పలరెడ్డి, మాచర్ల అచ్చయ్య పాల్గొన్నారు.

జగనే పెద్ద వెన్నుపోటుదారుడు : జిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి

విశాలాంధ్ర-విశాఖ సిటీ : జగనే పెద్ద వెన్నుపోటు దారుడు అని జిల్లా టిడిపి అధ్యక్షుడు, రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి అన్నారు. మంగళవారం జిల్లా టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శివ కుమార్ కి వెన్నుపోటు పొడిచి జగన్ పార్టీని తీసుకున్నాడు అన్నారు. వెన్నుపోటు తిను నిర్వహించే నైతే ఒక హక్కు జగన్ కు లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. బాబాయ్ కి గొడ్డలి పోటు పొడిచి ఇప్పుడు వెన్నుపోటు దినం నిర్వహిస్తావా? అని ఎద్దేవా చేశారు. సొంత చెల్లికి, తల్లికి వెన్ను పోటు పొడిచింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. వైసిపి హయంలో రాష్ట్రం సర్వనాశనం అయిందని ధ్వజమెత్తారు. 4 వేలు వరకు పెన్షన్ పెంచామని, ఉచిత గ్యాస్ అమలు చేశాం, అన్నదాత సుఖీ భవ, తల్లి కి వందనం, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం అని చెప్పారు. అమరావతిని సర్వనాశనం చేశారు మూడు రాజధానులు అని చెప్పి ప్రజలను మభ్యపెట్టారన్నారు. ఎన్నికల హామీల్లో 70 శాతం వరకు హామీలు అమలు చేశామన్నారు. రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్, దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సీతం రాజు సుధాకర్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి రావడంతోనే విధ్వంసంతో పాలన మొదలుపెట్టాడని విమర్శించారు. వైసిపి పాలనను చూసి రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందు రాలేకపోయారన్నారు. వాలంటీర్లు నియామాకం చేసి వాళ్ళ భవిష్యత్తు మీద దెబ్బ కొట్టాడని, వారు ఎక్కడ ఉద్యోగం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నేను నా అనే ధోరణితో వైసిపి కార్యకర్తలు కూడా రోడ్డుమీద పడితే పరిస్థితికి తీసుకొచ్చాడు జగన్ అని అన్నారు.

నేడు చందక పంచాయతీలో జన ఔషధీ కార్యక్రమం

ఇరిగేషన్ ఛానల్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-అనందపురం : మండలం చందక పంచాయతీలోని పందలపాక ఐటీటీపీ, ప్రాంగణంలో బుధవారం 9:30 గంటలకు "జన ఔషధీ" కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నామని ఎంపీడీవో వి.జానకి తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యులు భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమం అనంతరం నీళ్ల కుండీలు వద్ద ఇరిగేషన్ ఛానల్ ప్రారంభోత్సవం కూడా జరుగ నుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు హాజరుకావాలని కోరారు.

ఓజా జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షునికి ఎమ్మెల్యే పంచకర్ల సత్కారం

విశాలాంధ్ర-పెందుర్తి : అవర్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్(ఓజా) విశాఖ జిల్లా అధ్యక్షుడిగా పెందుర్తికి చెందిన దూది వెంకట్, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా పి.నరేంద్రలను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వాల్మీకి నాగరాజు నియమించారు. రెండు జిల్లాలకు చెందిన ఓజా జర్నలిస్టులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎంపికైన ఓజా కార్యవర్గ సభ్యులు పెందుర్తి ఎమ్మెల్యే, విశాఖ రూరల్ జిల్లా జనసేన అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబును మంగళవారం ఉదయం సుజాతనగర్ జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల నూతనంగా ఎంపికైన ఓజా విశాఖ, అనకాపల్లి జిల్లాల అధ్యక్షులు దూది వెంకట్, పి.నరేంద్రలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలు పరిష్కారానికి కృతనిశ్చయంతో పనిచేయాలని వారికి సూచించారు. పాత్రికేయులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వెంకట్, నరేంద్ర మాట్లాడుతూ ఓజా అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని, పాత్రికేయ మిత్రుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని తెలిపారు. తమకు ఈ బాధ్యతలు అప్పగించిన ఓజా వ్యవస్థాపకుడు వాల్మీకి నాగరాజుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షులు రామప్పారావు, ఉపాధ్యక్షులు గొర్లె ఈశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోరా రాజీవ్, జిల్లా కోఆర్డినేటర్ సిద్ధనాతి గోపి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఏడాది కూటమి పాలన సందర్భంగా సంక్రాంతి, దీపావళి పండుగలు

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

విశాలాంధ్ర-పెందుర్తి : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలన ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగాను, జగనాసుర పీడ విరగడై ఏడాది పూర్తి అయిన సందర్భంగాను బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి, దీపావళి పండుగలు జరుపుకుంటారని పెందుర్తి ఎమ్మెల్యే జనసేన విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సుజాతనగర్ జనసేన కార్యాలయంలో ఆయన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైన్, మైన్, ల్యాండ్, సాండ్ దోపిడీ చేసి లక్షలాది కోట్ల రూపాయలు కొల్లగొట్టిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు కేవలం 11 సీట్లకు పరిమితం చేశారని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమం ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రజారంజక పాలన సాగిస్తుందని వెల్లడించారు. ప్రజా రంజకంగా సాగుతున్న ఎన్డీఏ పాలనకు మద్దతు పలుకుతూ బుధవారం ఉదయం ప్రజలందరూ ఇళ్ళ ముందు రంగవల్లులు అద్దుకుని సందడి చేసుకుంటారని, అలాగే జగనాసుర పీడ విరగడైనందుకు సాయంత్రం దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకుంటారని వెల్లడించారు. అధికారం కోసం డబ్బు కోసం సొంత చెల్లిని అమ్మను బయటికి కాకుండా బాబాయిని కిరాతకంగా అంతమొందించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అని విమర్శించారు. 151 సీట్ల నుండి 11 సీట్లకు దించేసిన అతనిలో ఏమాత్రం పరివర్తన రాలేదని మండిపడ్డారు. 2029 ఎన్నికల్లో వైసీపీకి ఆ సీట్లు కూడా రావని స్పష్టం చేసిన ఎమ్మెల్యే పంచకర్ల ప్రధానిగా నరేంద్ర మోడీ ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ మళ్లీ అధికార పగ్గాలు చేపట్టి అటు దేశాన్ని ఇటు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం మూడు మండలాల నుండి పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

విజిలెన్స్ విభాగం ఎప్పుడు ఏర్పాటు చేస్తారు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో విజిలెన్స్ విభాగం ఎప్పుడు ఏర్పాటు చేస్తారని భక్తులు, స్థానికులు దేవాదాయ శాఖ ను ప్రశ్నిస్తున్నారు. దేవాలయాలు అంటే పవిత్రంగా చూస్తాం. కానీ కొంత మంది పుణ్యమా అని దేవాలయాల్లో నిర్వాహణ లోపాలు బయటపడుతున్నాయి. కొన్ని చోట్ల దేవాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పనితీరుపై కూడా అనుమానాలు రావడంతో ఎక్కడికక్కడ విచారణలు జరుగుతున్నాయి. దేవాలయాల్లో విజిలెన్స్ విభాగం అనేది సాధారణంగా ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. ఈ విజిలెన్స్ విభాగం దేవాలయాల నిర్వహణ, ఆర్థిక లావాదేవీలు, ఆస్తులు, మరియు ఇతర అంశాలలో అవినీతి నివారించడానికి, సంబంధిత ఫిర్యాదులను పరిశోధించడానికి పనిచేస్తుంది.

నివారణ విజిలెన్స్: అవినీతిని అరికట్టడానికి, నివారణ చర్యలు చేపట్టడం.

ఫిర్యాదుల పరిశోధన: దేవాలయ ఉద్యోగులపై వచ్చిన అవినీతి ఫిర్యాదులను పరిశోధించి, దర్యాప్తు చేయడం. అవినీతి నిరోధక చర్యలు: దేవాలయాల నిర్వహణలో అవినీతిని నివారించడానికి అవసరమైన చర్యలను తీసుకోవడం.

ఆర్థిక లావాదేవీల పర్యవేక్షణ: దేవాలయాల ఆర్థిక లావాదేవీలను పర్యవేక్షించడం, అవసరమైన చోట తనిఖీలు నిర్వహించడం.

గోవా సీఎంను కలిసిన గంటా

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : బీచ్ టూరిజం అధ్యయనం కోసం గోవా వెళ్లిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్, టూరిజం శాఖ మంత్రి రోహన్ ఖవుంటే లతో సోమవారం సమావేశమయ్యారు. టూరిస్టుల స్వర్గధామంగా భావించే గోవాలో విజయవంతంగా నడుస్తున్న పర్యాటక ప్రాజెక్టులను గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా బీచ్ టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు.. ఆ రంగంలో వస్తున్న కొత్త కొత్త ప్రాజెక్టులు.. తదితర అంశాల గురించి చర్చించారు. సువిశాలమైన బీచ్ ఉన్న విశాఖ, భీమిలిలలో ఆయా ప్రాజెక్టుల అమలు అవకాశాలు వివరించారు. టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని, టూరిజానికి పరిశ్రమ హెూదా ఇవ్వడం ద్వారా అనేక రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తున్నామని తెలిపారు.

నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్-యూనిసెఫ్ లీడర్‌షిప్ సమ్మిట్ 2025కు ఓక్రిడ్జ్ విద్యార్థులు

విశాలాంధ్ర-తగరపువలస : ఓక్రిడ్జ్ వైజాగ్ విద్యార్థులు ఎన్ఏఈ -యూనిసెఫ్ లీడర్‌షిప్ సమ్మిట్ 2025లో పాల్గొనబోతున్నారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం నుండి నలుగురు విద్యార్థులు ఆనందిత, ఐశ్వర్య, విభా మరియు వృషాలి ఈ సంవత్సరం జూన్‌లో అమెరికాలోని హ్యూస్టన్ నగరంలో ఉన్న ది విలేజ్ స్కూల్ వద్ద నిర్వహించనున్న నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ -యూనిసెఫ్ లీడర్‌షిప్ సమ్మిట్ 2025లో పాల్గొనడానికి ఎంపికయ్యారు. ఈ బృందానికి ఓక్రిడ్జ్ వైజాగ్ సోషల్ ఇంపాక్ట్ లీడ్ అయిన మాధురి గుప్త మార్గదర్శకత్వం వహించనున్నారు.

వారంపాటు జరిగే సమ్మిట్‌లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ఏఈ పాఠశాలల విద్యార్థుల నాయకుల్ని ఒకచోట చేర్చనున్నారు. వారు నాయకత్వ లక్షణాలపై శిక్షణ పొందే వర్క్‌షాపులు, చర్చలు, గ్రూప్ ప్రాజెక్ట్స్ లో పాల్గొంటారు. ఇందులో సమాజంలో అంతర్భావిత్వం, యూనిసెఫ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ పై అవగాహన, పియర్ టాక్స్, మరియు వరల్డ్ చిల్డ్రెన్స్ డేకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఉంటాయి. గత మూడు సంవత్సరాలుగా ఓక్రిడ్జ్ వైజాగ్ విద్యార్థులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటూ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలపై సానుకూల ప్రభావాన్ని చూపించే ప్రయత్నాలు చేశారు. "మా విద్యార్థులపై మాకు గర్వంగా ఉంది. ఈ సమ్మిట్ ద్వారా వారు ప్రపంచ స్థాయిలో విలువైన అనుభవాలను పొందుతారు," అని స్కూల్ ప్రిన్సిపల్ శైల భమిడిపాటి చెప్పారు. "ఇది వారి నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా సమాజంలో సత్యమైన మార్పునకు దారితీయగలుగు తుందని, ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం విద్యార్థులను ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనగల నాయకులుగా తీర్చిదిద్దడంలో నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

గురుస్వామి తమ్మిన భాస్కర్‌రావు కన్నుమూత

విశాలాంధ్ర-అనందపురం : మండలం మెట్టమీద పాలెం గ్రామానికి చెందిన తమ్మిన భాస్కరరావు (గురు స్వామి) అనారోగ్యం తోమృతి చెందారు. తమ్మిన భాస్కర రావు (అయ్యప్ప స్వామి) (85) అయ్యప్ప స్వామి భక్తుడు. ఈయన 108 సార్లు మాల వేసి శబరిమల వెళ్లారు. ఆయన సమక్షంలో వేలాది మంది అయ్యప్ప దీక్ష తీసుకున్నారు. ఈయన 4సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఇంటి వద్దనే ఉంటూ చికిత్స పొందుతున్నారు. ఇతనికి భార్య లక్ష్మి, కుమారులు, మణికంత, చంటి ఉన్నారు. ఈయన మృతి వార్త తెలుసుకున్న భక్తులు, గ్రామస్థులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పుస్తక పఠనం వల్ల ఎన్నో ప్రయోజనాలు

విశాలాంధ్ర-మల్కాపురం : పుస్తక పఠనం వల్ల విషయ పరిజ్ఞానం పెరగడమే కాక, విశ్లేషణా శక్తి, విమర్శనాశక్తి, సమస్యా పరిష్కార శక్తి కూడా అభివృద్ధి చెందుతాయని ములగాడ మండల విద్యాధికారి వెంకట్రావు అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- పుస్తకాలు ఎక్కువగా చదవడం వల్ల భావప్రకటనా శక్తి పెరుగుతుందని, నాయకత్వ లక్షణాలు వస్తాయని అన్నారు. చిన్న వయసులో చదివిన విషయాలు ఎప్పటికీ మర్చిపోమని, అందుకే చిన్న వయసులోనే ఎక్కువ పుస్తకాలు చదవాలని ఆయన అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ బాలలు క్రమశిక్షణతో, బాధ్యతగా ఉండాలని అన్నారు. తల్లితండ్రులను, పెద్దలను గౌరవించడం, వార్తాపత్రికలను నిరంతరం చదవడం, సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండడం చిన్నారులకు ఎంతో అవసరం అని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్, జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి కూడా ప్రసంగించారు. అనంతరం బాలలు నృత్యాన్ని, ప్రాజెక్టులు తయారు చేయడాన్ని అభ్యసించారు.

వెల్లంకి గ్రామంలో యోగా శిక్షణ

విశాలాంధ్ర-అనందపురం : జాతీయ యోగ శిక్షణలో భాగంగా ఈనెల 21న జరగనున్న నేపథ్యంలో , వెల్లంకి గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. గ్రామంలోని కల్యాణ మండపంలో ఏర్పాటైన ఈ శిక్షణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యోగ అనేది ఆరోగ్యానికి బలమైన సాధనం. ప్రతి ఒక్కరూ దీన్ని అలవరచుకుంటే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం" అని తెలిపారు. గ్రామ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం 6 రోజులు పాటు నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కంచ రాపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు పడాల అప్పలనాయుడు, జనసేన పార్టీ నాయకుడు గోలగాని గోవిందు, ఇతర కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, ద్వాక్రా గ్రూప్ సభ్యులు, పంచాయతీ వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

విశాలాంధ్ర-అనందపురం : మండలంలోని బోని వెల్లంకి గ్రామాలలో దీక్షిత కృషి వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, భారతీయ వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి పాల్గొని రైతులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు వ్యవసాయ సంక్షేమ పథకాలపై వివరంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యత పచ్చిరొట్ట ఎరువుల వినియోగం విత్తనశుద్ధి, ఎరువుల యాజమాన్యం తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు వరి పంటలో నూతన రకాలు (ఎంటియు-1224, 1262,1318, బిపిటి 2295, 2846 గురించి వివరాలు ఉద్యానశాఖ పథకాలలో ఆయిల్ పామ్ సాగు, హైబ్రిడ్ కూరగాయల విత్తనాలపై 50% రాయితీ, డ్రిప్ ఇరిగేషన్సేంద్రియ వ్యవసాయం పి ఎం డి ఎస్ కిట్ల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆర్. సత్యనారాయణ రెడ్డి,జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె .మోహన్ రావు వ్యవసాయ శాస్త్రవేత్తలు డా! ఎన్. రాజ్ కుమార్, డా! సౌజన్య, డా! ఎన్ కిషోర్‌కుమార్, డాక్టర్ టి.కిరణ్‌కుమార్, ఇందిరా, వెంకటేశం,భవాని, ఉమామహేశ్వరరావు ,మండల వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ, గ్రామ వ్యవసాయ అధికారులు, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్‌రాజ్

విశాలాంధ్ర-పెందుర్తి : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేకపోయినందుకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జూన్ 4 బుధవారం నిర్వహించనున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, కార్మికులు ప్రజలు భారీగా పాల్గొనాలని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, ఆపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం రాంపురంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఒక్క పెన్షన్ మినహా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టులు చేసి కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం సాగిస్తున్న అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేలా పాలకులపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు రాంపురం వైసీపీ కార్యాలయం నుండి పెందుర్తి తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతియుతంగా భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పిస్తామని అదీప్ రాజ్ తెలియజేశారు.

భూకబ్జాలపై పోరాటం : ఎన్డీఏ నాయకులు సాగిస్తున్న భూ కబ్జాలపై పోరాటం సాగిస్తామని మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ తెలిపారు. బుధవారం ఉదయం వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం అనంతరం చిన్నముసిడివాడ సర్వేనెంబర్ 113లో ఆక్రమణలు, కార్మిక నగర్ చెరువు కబ్జాపై ఆందోళన చేపడతామని వెల్లడించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కార్మిక నగర్ చెరువు గట్టును అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ నిర్మాణం కోసం 40 లక్షలు నిధులు మంజూరు చేయించామని గుర్తు చేశారు. ప్రస్తుత పాలకులు ఆ చెరువును పూర్తిగా కబ్జా చేశారని విమర్శించారు. దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బయల పూడి భగవాన్ జయరాం మధుపడ అంజి మెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం బంగారమ్మ తల్లి పడకు హాజరైన చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర

విశాలాంధ్ర-పద్మనాభం : పద్మనాభం మండలంలో పద్మనాభం గ్రామం దేవత శ్రీ బంగారమ్మతల్లి పండుగ సందర్భంగా పద్మనాభంగ్రామ సర్పంచ్ పద్దు పాప దంపతులు ఆహ్వానం మేరకు విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వై.యస్.ఆర్.సీ.పీ. జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) శ్రీ బంగారమ్మ తల్లి రథాలు ఊరేగింపు లో పాల్గొని గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, వైయస్సార్ వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు,పద్మనాభం సర్పంచ్

పద్దు పాప, బుగత సత్యనారాయణ, మండల వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జేసీని కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి కుమార్‌రాజు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా నూతనంగా బి.కుమార్‌రాజు విధులలో చేరిన సందర్భంగా మంగళ వారం జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్ ఛార్జ్ మరియు జాయింట్ కలెక్టర్ కె.మయూరు అశోక్‌ని వారి చాంబరులో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసారు. ఈ సందర్భంగా గ్రంధాలయాల అభివృద్ధిపై చర్చించారు.

ఇండియా ఎడ్‌ను ప్రారంభించిన ఆక్సిలో ఫిన్ సర్వ్

విశాలాంధ్ర-విశాఖపట్నం : భారతదేశంలో విద్యపై దృష్టి సారించిన ఎన్ బి ఎఫ్ సి, ఆక్సిలో ఫిన్ సర్వ్, వడ్డీలేని పాఠశాల మరియు ట్యూషన్ ఫీజు ఫైనాన్సింగ్ సొల్యూషన్ అయిన 'ఇండియాఎడ్'ను ప్రారంభించి నట్లు ప్రకటించింది. భారతదేశంలో విద్యకు నిధులు అందించే విధానాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడిన ఇండియాఎడ్, విద్యార్థులు మరియు విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను పరిష్కరిస్తుంది. సంస్థాగత భాగస్వామ్యాలతో ప్రారంభించి, అభ్యాసకులు, నిర్వాహకులు ఇద్దరికీ ప్రయోజనం చేకూర్చే రీతిలో అనుకూలీకరించిన ఫైనాన్సింగ్ పరిష్కారాలతో మేము పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, ఎడ్టెక్ ప్రొవైడర్లతో నేరుగా భాగస్వామ్యం చేసుకుంటున్నాము" అని ఆక్సిలో ఫిన్సర్వ్, దేశీయ రుణాల చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆనంద్ సుబ్రమణ్యం తెలిపారు. భారతదేశం యొక్క ప్రైవేట్ విద్యా మార్కెట్ 52 బిలియన్ డాలర్లగా అంచనా వేయబడింది. పెరుగుతున్న డిజిటలైజేషన్, వ్యక్తిగతీకరించిన అభ్యాస ఫార్మాట్‌లతో 12శాతం సిఏజిఆర్ వద్ద ఇది పెరుగుతూనే ఉంది. ఆక్సిలో యొక్క ఇండియాఎడ్, కంపెనీ యొక్క బలమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు మరియు ఇటీవలి మూలధన మద్దతుతో, ఈ పెరుగుతున్న అవసరాన్ని సౌకర్యవంతంగా మరియు వేగంగా తీర్చడానికి సిద్ధంగా ఉంది.

జేఈఈలో వేదాంతు విద్యార్థి దక్ష్‌కి జాతీయస్థాయి 15వ ర్యాంకు

విశాలాంధ్ర-విశాఖపట్నం : భారతదేశంలో ఉన్న జె ఈ ఈ తయారీ ప్లాట్ఫామ్ లలో అగ్రగామిగా ఉన్న వేదాంతు విద్యాసంస్థ తాజాగా విడుదలైన జేఈఈ అడ్వాన్సడ్ 2025 లో ఫలితాల్లో ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వేదాంతు సహ వ్యవస్థాపకులు & విద్యావేత్తల అధిపతి ఆనంద్ ప్రకాష్, వంశీకృష్ణ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో బెంగుళూరుకి చెందిన వేదాంతు విద్యార్థి దక్ష్ తయలియా ఇండియా మొత్తంలో 15 ర్యాంక్ ని సాధించారని చెప్పారు. గణితంలో 120 మార్కులు స్కోర్ చేసి కర్ణాటకా రాష్ట్రంలో మొదటి ర్యాంక్ తో నిలిచాతన్నారు. వేదాంతు యొక్క 3 సంవత్సరాల లాంగ్ టర్మ్ బ్యాచ్‌కి చెందిన విద్యార్థి దక్ష్‌తోపాటూ గోరఖ్పూర్ నుంచి వచ్చిన ప్రఖర్ సింగ్ కూడా ఆల్ ఇండియా స్థాయిలో 92 వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. వీరు మాత్రమే కాకుండా జేఈఈలో వేదాంతు విద్యార్థులు 8 మంది టాప్ 100లో, 20 మంది టాప్ 500లో, 83 మంది టాప్ 5,000లో స్థానం సంపాదించారన్నారు. ఆన్లైన్, ఆఫ్‌లైన్ విధానంలో వేదాంతు విద్యార్థులు మంచి ప్రతిభ చూపారన్నారు. వేదాంతు దాని ఆఫ్లైన్ లెర్నింగ్ సెంటర్(వీఎల్‌సీ)లను ఇండియా అంతటా విస్తరించిందన్నారు. ఈకేంద్రాలు మంచి చదువుని, నిర్మాణాత్మక కార్యక్రమాలు, సాంకేతికతతో కూడిన వాతావరణంలో లోతైన మార్గదర్శకత్వం ఎల్ వాటి ప్రధాన భాగంలో అత్యధిక వ్యక్తిగత శ్రద్ధ, వారి మొదటి పూర్తి విద్యా

డిస్నీ ట్రాపికల్ కలెక్షన్‌ను విడుదల చేసిన మాక్స్ ఫ్యాషన్

విశాలాంధ్ర-విశాఖపట్నం : అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు కలిగిన సంస్థ డిస్నీ యొక్క లిలో & స్టిచ్ షో రిలీజ్‌కు ముందు మాక్స్ ఫ్యాషన్ యొక్క లేటెస్ట్ కలెక్షన్‌ను పిల్లలు, టీన్స్ & యువత కోసం ఆవిష్కరించిందని డిస్నీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఇండియా డైరెక్టర్ ప్రియా నిజారా, మాక్స్ ఫ్యాషన్ డిప్యూటీ సీఈఓ సుమిత్ చంద్నా చెప్పారు. ఈ ఉత్తేజకరమైన కొత్త కలెక్షన్ ట్రాపికల్ ఛార్మ్‌ని, ఐల్యాండ్ స్పిరిట్ ను ఆవిష్కరిస్తుందన్నారు. ఇది అభిమానులకు లేటెస్ట్, ఉల్లాసభరితమైన స్టైల్స్‌ని అందిస్తుందన్నారు. ట్రెండీ మరియు అందరూ చాలా హ్యాపీగా యాక్సెస్ చేయగల దుస్తులకు ప్రసిద్ధి చెందింది ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మాక్స్ ఫ్యాషన్ మాక్స్ ఉత్సాహభరితమైన కలెక్షన్ ఇది అన్నారు. మే 24న ముంబయిలోని మెగుమిలో జరిగిన ఉత్సాహభరితమైన ప్రదర్శనలో మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పేరెంటింగ్ ఇన్ఫ్లుయెన్సర్లు మరియు వారి పిల్లలతో ఒక సరదా ఫ్యాషన్ వాక్ జరిగిందన్నారు. ఇది స్టోరీ యొక్క ఐలాండ్ స్పిరిట్ కు ప్రాణం పోసిందని, నటి బిపాషా బసు షో స్టాపర్‌గా షోను అలంకరించారన్నారు. ఉత్సాహభరితమైన ప్రింట్లు మరియు నారింజ, బ్రీజీ బ్లూస్, రిఫ్రెషింగ్ గ్రీన్స్ మరియు కలలు కనే పాస్టెల్‌ల ప్రకాశవంతమైన వేసవి పాలెట్‌ను కలిగి ఉందన్నారు. దాదాపు ఒక దశాబ్దం క్రితం మొదటి డిస్నీ-థీమ్ డ్ కలెక్షన్ ను ప్రారంభించామని, ఎల్లప్పుడూ డిస్నీ యొక్క టైంలెస్ కథల నుండి ప్రేరణ పొందుతాము" అని అన్నారు ఆయన మాట్లాడుతూ... "క్లాసిక్‌ల నుండి ప్రేరణ పొందడం ఎల్లప్పుడూ మా యువ వినియోగదారులతో కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుందన్నారు. మా తాజా 'లిలో & స్టిచ్'-థీమ్డ్ కలెక్షన్ డిస్నీతో మా బలమైన సృజనాత్మక సహకారానికి నిదర్శనంగా నిలుస్తుంది." అని అన్నారు.

ఒలింపియాడ్ అవార్డులలో ప్రతిభ చూపిన విశాఖపట్నం విద్యార్థులు

విశాలాంధ్ర-విశాఖపట్నం : విశాఖపట్నంలోని ప్రియాంక విద్యాయోదయ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2024-25 సంవత్సరానికి ఎస్ ఓ ఎఫ్ ఒలింపియాడ్ పరీక్షలో అగ్రస్థానంలో నిలిచారు. సైరా థాపా ధర్విహ్ పత్రోబోత్ అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో మొదటి ర్యాంకు సాధించారు. ఇసారపు జస్వంత్ శ్రీ, కోటగిరి కీర్తి చందన ఇద్దరూ అంతర్జాతీయ సామాజిక శాస్త్ర ఒలింపియాడ్‌లో రెండవ ర్యాంకు సాధించారు. కాంద్రపువంసి కృష్ణారెడ్డి, సుంకరి రేవంత్, కాకినాడ నీహాల్ అనే ముగ్గురు అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో మూడవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఎస్ఓఎఫ్ వ్యవస్థాపక డైరెక్టర్ మహాబీర్ సింగ్ మాట్లాడుతూ అంతర్జాతీయ విద్యార్థుల విజేతల అద్భుతమైన విజయాలను జరుపుకోవడమే కాకుండా, సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఎస్ఓఎఫ్) 72 దేశాల నుండి అంకితభావంతో పనిచేసిన ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయుల పనితీరును కొనియాడారు. ఈ సంవత్సరం ఎస్ ఓ ఎఫ్ ఒలింపియాడ్‌లో విశాఖపట్నం నుండి 45600 మందికి పైగా విద్యార్థులు సహా 72 దేశాల నుండి సుమారు మిలియన్ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. టింపనీ పాఠశాల, ప్రియాంక విద్యాయోదయ ఉన్నత పాఠశాలతో సహా విశాఖపట్నం నుండి ప్రముఖ పాఠశాలలు పాల్గొన్నాయి.

ఎన్ఈపీ లక్ష్యాలను సాధించేలా యూనివర్సిటీలకు చేయూతనిస్తున్న ఎన్ఐఏటీ

విశాలాంధ్ర-విశాఖపట్నం : నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) 2020 మార్గదర్శకత్వంలో భారతదేశ విద్యా వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ మార్పులో యుజిసి, ఏఐసిటిఈ సంస్థలు విద్యను నైపుణ్యానికి పెద్దపీట వేసేలా మార్చేందుకు ఎంతగానో కృషిచేస్తూ అనేకచర్యలు తీసుకుంటున్నా యని ఎన్ఐఏటి ప్రతినిధి రాహుల్ అత్తులూరి అన్నారు. ఈఆశయాన్ని వేగంగా ముందుకు తీసుకు వెళ్లడానికి నెక్ట్‌వేవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్ (ఎన్ఐఏటి) ప్రారంభించిన యూనివర్సిటీ భాగస్వామ్య మోడల్‌ని భారతదేశంలోని పలు యూజీసీ అప్రూవ్డ్ యూనివర్సిటీలు అమలు పరుస్తున్నా యన్నారు. నైపుణ్య ఆధారిత విద్యకు దేశవ్యాప్తంగా అనుకరించదగినదిగా ఈ మోడల్ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. "విద్యార్థులకు చక్కటి కెరియర్ ఫలితాలు తీసుకువచ్చేలా యూనివర్సిటీలను బలపరచడమే ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం" అని నెక్ట్‌వేవ్ & ఎన్ఐఏటి కో ఫౌండర్ రాహుల్ అత్తులూరి అన్నారు. "ఒకవైపు యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్‌ను తమదైన విధంగా కొనసాగిస్తుంది. మరోవైపు విద్యార్థులు ఇండస్ట్రీకి సిద్ధమవ్వడానికి అవసరమైన ప్రతిదీ హ్యాండ్స్-ఆన్ స్కిల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ప్రాక్టీషనర్ల నుంచి సెషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్స్, ప్లేస్మెంట్స్ ఇలా కావలసిన అన్నింటిలో ఎన్ఐఏటి తోడ్పాటునందిస్తుంది." అని తెలిపారు. ఈ భాగస్వామ్యంలో యూనివర్సిటీల కరికులంని మెరుగుపరచడానికి ఎన్ఐఏటి ఇన్‌సైట్స్ ఇవ్వడం ఒక కీలకమైన అంశం. ఈ ఇన్‌సైట్స్ ని 3,000కి పైగా కార్పొరేట్ కంపెనీలు, 10,000కి పైగా టెక్ ప్రొఫెషనల్స్ కమ్యూనిటీ, తమ అంతర్గత ఆర్ అండ్ డి ప్రొడక్ట్ డెవలప్మెంట్ ఇలా అనేక మూలాల నుంచి ఎన్ఐఏటి సేకరిస్తుందన్నారు. ఈ ఇన్‌సైట్స్‌ని ఎన్ఐఏటి యూనివర్సిటీలకు స్ట్రక్చర్డ్ రిపోర్ట్స్, వైట్‌పేపర్స్ రూపంలో సమర్పిస్తుంది. వీటిలో లేటెస్ట్ ఇండస్ట్రీ ట్రెండ్స్, జాబ్ రోల్స్, స్కిల్ గ్యాప్స్ వంటి అంశాలు స్పష్టంగా ఉంటాయని చెప్పారు.